అన్ని విధాలా అనువైన స్థలాలనే నిరుపేదలకు ఇస్తాం __ మంత్రి విశ్వరూప్

అమలాపురం, ఏప్రిల్ 20

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 25 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో అన్ని విధాల అనువైన స్థలాల నే నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పిని పే విశ్వరూప్ అన్నారు. నిరుపే దలకు పంపిణీ చేయబోయే ఇళ్ల పట్టాలకు సంభందించి అల్లవరం మండలం లో రెవెన్యూ అధికారులు సేకరించిన ఇండ్ల స్థలాలు ను సోమవారం మంత్రి అమలాపురం ఆర్.డి. ఓ బి.హెచ్. భవానీ శంకర్ తో కలిసి పరిశీలించారు. ముందుగా మంత్రి మండల పరిధిలోని ఎంట్రి కొన గ్రామంలో సేకరించిన 1 ఎకరం 82 సెంట్లు స్థలాన్ని, పరిశీలించారు. అనంతరం డి. రావులపాలెం లో సేకరించిన మూడు ఎకరాల స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అల్లవరం మండలంలో ఇండ్ల స్థలాలు కు అర్హులైన లబ్దిదారులు 1875 మంది ఉండగా వీరికి 46.87 ఎకరాలు అవసరం కాగా ఇంతవరకు 28 ఎకరాలు రెవెన్యూ అధికారులు సేకరించారు. ఇంకనూ 18 ఎకరాలు  సేకరించవలసి ఉందని అయితే ఇందులో 9 ఎకరాలు ప్రభుత్వ స్థలం అందుబాటులో వుందని అల్లవరం మండల తహశీల్దారు సి.హెచ్. అప్పారావు తెలియచేశారు.  బోడ స కుర్రు మినహా అన్ని గ్రామాలలో ను భూ సేకరణ పూర్తి అయ్యిందని ఆయన తెలిపారు. మంత్రి వెంట అమలాపురం ఆర్.డి. ఓ బి.హెచ్. భవానీ శంకర్, అల్లవరం మండల తహశీల్దారు సి.హెచ్. అప్పారావు, ఇళ్ల శేషారావు మట్టపర్తి  నాగేంద్ర, కొ నుకు బాపూజీ, జంపన రమేష్ రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.